LVPEI
So that all may see
L V Prasad Eye Institute

## నేత్రదాన ప్రతిజ్ఞ చేయమని ప్రజలను కోరుతున్న ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

***38వ నేత్రదాన పక్షోత్సవం: ఆగస్ట్ 25 – సెప్టెంబర్ 8, 2023***

*నేత్రదాన పక్షోత్సవం సందర్భంగా అవగాహనా కార్యకలాపాల శృంఖలను నిర్వహిస్తున్న ఎల్విపిఇఐ*

*ఎల్విపిఇఐ నేత్రదాన హెల్ప్‌లైన్:* హైదరాబాద్: +91 9849545822; భుబనేశ్వర్: +91 9337704637; విశాఖపట్నం: +91 9440821919; విజయవాడ: +91 9642351513

**పత్రికా ప్రకటన**

భారతదేశంలోని 10 మిలియన్ అంధులలో 2 మిలియన్ భారతీయులు కార్నియల్ అంధత్వం బారిన పడుతున్నారు. అందులో 60% 12 ఏళ్ల వయస్సులోపువారు. ఇది కార్నియా సంబంధిత వ్యాధి, గాయం లేదా ఇన్ఫెక్షన్ కారణంగా రావచ్చు. ఇందులో కంటి కార్నియా అపారదర్శకమవుతుంది. అపారదర్శక కార్నియా ఉన్న వ్యక్తి చూడలేరు. ఈ స్థితిని కార్నియల్ అంధత్వం అంటారు.

కార్నియల్ అంధత్వానికి కార్నియా మార్పిడి మాత్రమే తెలిసిన చికిత్స, దీనికి గణనీయమైన సంఖ్యలో నేత్రదానం అవసరం. కానీ, నేత్రదాన సంబంధిత అపోహలు మరియు భయాలతోపాటు అవగాహన లేకపోవడంవలన ఈ సంఖ్య చాలా తక్కువగా ఉంటున్నది. భారతదేశంలో ప్రస్తుత కార్నియా సేకరణ కేవలం నాలుగులో ఒకవంతు రోగుల అవసరాలను మాత్రమే తీర్చగలదు. 38వ జాతీయ నేత్రదాన పక్షోత్సవ ప్రారంభంలో **హైదరాబాద్ ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలోని రామాయమ్మ అంతర్జాతీయ నేత్రనిధి మెడికల్ డైరెక్టర్ డా సునీత చౌరాసియా** ఈ అంతరాన్ని నొక్కి చెప్పారు. "నేత్రదానానికి ప్రతిజ్ఞ చేయాలని మరియు ఈ అంతరాన్ని తగ్గించడంలో సహాయపడాలని మేము ప్రజలను కోరుతున్నాము" అని ఆమె అన్నారు.

ఎల్విపిఇఐ నేత్రనిధి వ్యవస్థ ఇప్పటివరకూ 1,33,585 దాత కార్నియాలను విజయవంతంగా సేకరించింది. ఎల్విపిఇఐ వ్యవస్థలో అంతర్గత కార్నియా మార్పిడి శస్త్రచికిత్సలకు ఈ కార్నియాలను ఉపయోగించడానికి అదనంగా సంస్థ ఎల్విపిఇఐ వ్యవస్థ వెలుపలి సర్జన్లకు కార్నియాలను పంపిణీ చేస్తున్నది, తద్వారా తమ ప్రయత్నాల ప్రభావాన్ని విస్తరిస్తున్నదికూడా. కార్నియా మార్పిడికై వేచియుండే సమయాన్ని గణనీయంగా తగ్గిస్తూ, భారతదేశంలో ఎల్విపిఇఐ దృష్టి-పునరుద్ధరించగల కార్నియాలను అందిస్తున్న అతిపెద్ద ప్రదాత.

"నేత్రదానం వ్యక్తి మరణించిన తరువాత, వారి కుటుంబ సభ్యుల సమ్మతితో మాత్రమే సంభవించగలదు. అందువల్ల, తమ కళ్ళను దానం చేస్తామని ప్రతిజ్ఞ చేస్తున్న వ్యక్తి తమ కుటుంబ సభ్యులకు  తెలియజేయడం మరియు తమ మరణం తరువాత తమ కోరికను గౌరవించమని వారిని కోరడం అంటే ముఖ్యం," అని జోడించారు డా చౌరాసియా.

LVPEI
So that all may see
L V Prasad Eye Institute

38వ నేత్రదాన పక్షోత్సవాన్ని పురస్కరించుకొని నేత్రదాన ప్రాముఖ్యతపట్ల ప్రజలలో అవగాహన కలిగించడానికి మరియు మరణం తరువాత తమ కళ్ళను దానం చేయడానికి ప్రజలను ప్రేరితులను చేయడానికి ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఆగస్ట్ 25వ తేదీనుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకూ కార్యకలాపాల శృంఖలను నిర్వహిస్తున్నది.

ఎల్విపిఇఐలో కార్నియా సేకరణ మరణించినవారి కుటుంబాల స్వచ్ఛంద విరాళాలు, భాగస్వామ్య కేంద్రాలు మరియు ఆసుపత్రి-ఆధారిత కార్నియా సేకరణ కార్యక్రమం (హెచ్సిఆర్పి) ద్వారా జరుగుతుంది. నేత్రదానానికి భాగస్వామ్య ఆసుపత్రులనుంచి సహకారం, మరియు గ్రీఫ్ కౌన్సిలర్లు మరియు నేత్రనిధులనుంచి కార్నియా వెలికితీసే శిక్షణ పొందిన టెక్నీషియన్ల ప్రత్యేక బృందం అవసరం. హెచ్సిఆర్పిలో మల్టీ-డిసిప్లినరీ ఆసుపత్రులలో ఒక నేత్రదాన కౌన్సిలరును పంపుతారు. వారు నేత్రదానానికై మరణించిన వ్యక్తి కుటుంబాన్ని కలుస్తారు. కౌన్సిలర్ మరణించిన వ్యక్తిని వైద్యపరంగా పరీక్షించి, మరణించిన వ్యక్తి కుటుంబాన్ని సమీపించి, నేత్రదానానికై ప్రోత్సాహిస్తారు.

**ఎల్విపిఇఐ నేత్రనిధి వ్యవస్థ:** ఈ వ్యవస్థలోని హైదరాబాద్, భుబనేశ్వర్, విశాఖపట్నం, మరియు విజయవాడ ప్రాంగణాలలో అత్యాధునిక నేత్రనిధి సౌకర్యాలు ఉన్నాయి.

- రామాయమ్మ అంతర్జాతీయ నేత్రనిధి, కల్లం అంజిరెడ్డి ప్రాంగణం, హైదరాబాద్: 1989లో స్థాపించిన ఈ నేత్రనిధి ఇప్పటివరకూ 1,03,090కు పైగా కార్నియాలను సేకరించింది మరియు 59,210కు పైగా కార్నియాలను పంపిణీ చేసింది.
- దృష్టి దాన్ నేత్రనిధి, మిథు తుల్సి ఛన్రాయ్ ప్రాంగణం, భుబనేశ్వర్: 2002లో స్థాపించిన ఈ నేత్రనిధి ఇప్పటివరకూ (ఆగస్ట్ 15, 2023వరకూ) 13,070కు పైగా కార్నియాలను సేకరించింది మరియు 10,655కు పైగా కార్నియాలను పంపిణీ చేసింది.
- మొహ్సిన్ నేత్రనిధి, జిఎంఆర్ వరలక్ష్మి ప్రాంగణం, విశాఖపట్నం: 2001లో స్థాపించిన ఈ నేత్రనిధి ఇప్పటివరకూ 12,545కు పైగా కార్నియాలను సేకరించింది మరియు 7230కు పైగా కార్నియాలను పంపిణీ చేసింది.
- టికె నేత్రనిధి, కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం, విజయవాడ: 2018లో స్థాపించిన ఈ నేత్రనిధి ఇప్పటివరకూ 4870కు పైగా కార్నియాలను సేకరించింది మరియు 2720కు పైగా కార్నియాలను పంపిణీ చేసింది.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి

పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 280+ కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 68 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.